**International Biodiversity conferences 2012 Closing Ceremony on 19th October 2012 in Hyderabad International Convention Centre**

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో చివరి రోజు అంతర్జాతీయ జీవవైవిధ్యం సదస్సులు**

After two long weeks of deliberations,countries finally reached a consensus on resource mobilisation by midnight on Friday,the final day of the 11th conference of parties (CoP) to the Convention on Biological Diversity (CBD).The parties have agreed to a Hyderabad Roadmap that envisages doubling of the budget that developed countries need to raise for biodiversity conservation by 2015.Sources indicated that this would amount to roughly $12 billion.This target is to be calculated on a baseline of roughly $6 billion which is the average of the budgets earmarked by these parties between 2006- 10.This fund will be used to assist developing countries to meet their biodiversity targets.

There was also some consensus on 75% of the developing countries integrating biodiversity conservation into their national agenda.An exception was,however,made for the least developed countries.These agreements will be legally adopted once passed by the plenary which had yet to do so at the time of going to press.With the group deciding on the CBD budget in talks till well past midnight,a clear picture as to the budget (Financial Resources ) is expected on Saturday.

However,early in the day on Friday,it had appeared unlikely that the parties would manage to reach common ground on the issue of resource mobilisation.In fact,the high-level delegates who were part of the closed door meeting on funds pointed at a serious disagreement between the developed and developing nations and had even suggested that reaching an agreement by the end of the deadline seemed highly improbable .

That the matter had hit a roadblock was evident at the initial proceedings of the plenary,on since 3.30 pm on Friday.The meet clearly indicated a rift between developing and developed nations on the issue of resources as document L-28 (on review of progress on implementation of national biodiversity strategies and action plans and related capacity-building support to parties ) came up for adoption on the floor of the house.

While developed nations,including the European Union,Switzerland and

Australia,blatantly refused to immediately implement their commitments as per Article 20 of the CBD until a final verdict on Financial Resources (being discussed at the closed-door meet ) was out,the developing nations felt otherwise.

In their plea to the chair,presided over by MoEF minister Jayanthi Natarajan,this other grouping (comprising China,Somalia and Malaysia among others ) sought a settlement on this clause with minor amendments.They suggested the deletion of the word immediate from the document so as to help the parties arrive at a compromise.

We have had too many square brackets (objections ).It is,therefore,best that we reword this part and settle the issue, the representative from China said.His request,however,failed to break the stalemate.Article 20 of CBD primarily calls for developed nations to provide financial support to developing countries so that they can fulfill their obligations and also meet their targets on biodiversity conservation.

Meanwhile,Republic of Korea was unanimously selected to be the chair for CoP-12.It may be recalled that the country had on Day I of the plenary submitted a request to play host to the next edition of the high-level summit.Welcoming the decision of the house,the representative from Korea thanked the current president (India ) and all other delegates for the opportunity.The nation even hosted a reception at the end of the first plenary session to mark its official appointment as the chair of CoP-12.
India, too, had cause for cheer when representatives from European Union suggested that a paragraph be included in the main document of CoP-11 acknowledging the incredible hospitality provided by the country and the city of Hyderabad.

The EU representatives congratulated India for a successful show as president of the convention.Among the 193 countries expected to turn up for the convention,the MoEF minister confirmed that 173 had sent delegations to the meet.

భారత్ అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్వహించిన అంతర్జాతీయ జీవ వైవిధ్య సదస్సు (కాప్-11) శుక్రవారం 19 అక్టోబర్ 2012తో ముగిసింది. జీవ వైవిధ్య పరిరక్షణకు వచ్చే ఎనిమిదేళ్లలో ఎంత ఖర్చు పెట్టాలి? ఆ నిధులను ఎలా సమీకరించాలి? అన్న అంశంపై ప్రతిష్టంభన నెలకొనగా.. మిగిలిన అన్నింటిపై దాదాపుగా ఏకాభిప్రాయం వ్యక్తమైంది. సదస్సు

ప్రారంభమైన నాటి నుంచి చివరిరోజు... చివరిక్షణం వరకూ కూడా నిధుల అంశంపైనే వాడివేడి చర్చలు జరిగాయి. జీవ వైవిధ్య పరిరక్షణకు అంతర్జాతీయ జీవ వైవిధ్య సమాఖ్య చేపట్టిన కార్యక్రమాలకు ఎంత మొత్తం కావాలన్న అంశం మొదలుకొని ఎవరు ఎంత ఇవ్వాల్సి ఉంటుందన్న అంశం వరకూ సదస్సు రెండు వర్గాలుగా విడిపోయింది.

వచ్చే రెండేళ్లలో భారత్‌లో జీవ వైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలకు దాదాపు రూ.265 కోట్లు వెచ్చిస్తామని భారత్ ఇప్పటికే ప్రకటించగా... జర్మనీ మరో అడుగు ముందుకేసి ఒక్క 2013 - 2014 సంవత్సరంలోనే ప్రపంచవ్యాప్తంగా అడవుల సంరక్షణకు తాము రూ.3,500 కోట్ల వరకూ ఖర్చు పెడతామని హామీ ఇచ్చింది. భారత్, బ్రిటన్‌లు సంయుక్తంగా జరిపిన ఒక అధ్యయనం ప్రకారం అయిచీ (రెండేళ్ల క్రితం జపాన్‌లో సదస్సు జరిగిన ప్రాంతం) లక్ష్యాల సాధనకు వచ్చే ఎనిమిదేళ్లలో కనిష్టంగా ఏడు లక్షల కోట్ల నుంచి 21 లక్షల కోట్ల రూపాయల వరకూ అవసరమవుతాయి. ఈ నేపథ్యంలోనే.. ఎవరు ఎంత ఇవ్వాల్సి ఉంటుంది? ఇప్పటివరకూ దేశీయంగా ఖర్చుపెట్టిన నిధుల మాటేమిటి? తదితర అంశాలపై ఎక్కువగా చర్చలు జరిగాయి. సభ్యదేశాల పర్యావరణ, అటవీ శాఖ మంత్రులు ఎక్కువగా పాల్గొన్న ఉన్నతస్థాయి విభాగంలో నిధులు, వనరుల సమీకరణన అంశంమే హాట్‌టాపిక్‌గా నిలిచింది.

ఈ నెల 17న ఈ మంత్రుల సదస్సు ప్రారంభం కాగా... చివరిరోజు వరకూ ఏ నిర్ణయమూ జరగలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు మొదలుకావాల్సిన ప్లీనరీ సమావేశాలు రెండు గంటలు ఆలస్యంగా మొదలయ్యాయి. ప్లీనరీకి అధ్యక్షత వహించిన కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి జయంతి నటరాజన్ అప్పటివరకూ చర్చించి సిద్ధం చేసిన పలు అంశాలను సమావేశం ముందు ఉంచారు. వాతావరణ మార్పులు, రక్షిత ప్రాంతాలు, జీవావరణ వ్యవస్థల పునరుద్ధరణ తదితర 30 అంశాలకు సంబంధించి పెద్దగా అభ్యంతరాలు లేకుండానే సదస్సు ఆమోదం తెలిపింది. జాతీయ స్థాయి జీవ వైవిధ్య పరిరక్షణ కార్యక్రమాల సమీక్ష, నిధుల సేకరణ అన్న అంశంపై

యూరోపియన్ యూనియన్ దేశాలు అభ్యంతరాలు లేవనెత్తాయి. దీంతో సభాధ్యక్షురాలు జయంతి నటరాజన్ ఇతర అంశాలను చేపట్టారు.

రెండేళ్ల క్రితం జపాన్‌లోని నగోయాలో జరిగిన కాప్ - 10 సదస్సు పూర్తిగా వాడివేడి చర్చలతో సాగితే.. కాప్ - 11లో మాత్రం అంత సందడి కనిపించలేదనే చెప్పాలి. నగోయాలో కుదిరిన ఒప్పందాన్ని ఆమోదించేలా చేయడంలో సదస్సు పెద్దగా విజయం సాధించలేదు.

164 దేశాలు సంతకాలు పెట్టిన ఈ ఒప్పందం అమల్లోకి రావాలంటే కనీసం 50 దేశాలు ఆమోదించాల్సి ఉంది. భారత్ సహా ఓ పది దేశాలు ఆమోదానికి సంసిద్ధత వ్యక్తం చేశాయని, స్వదేశాలకు వెళ్లిన తరువాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పాయని రాష్ట్రానికి చెందిన ముఖ్యాధికారి ఒకరు తెలిపారు. కాప్ - 12 సమావేశాలను దక్షిణ కొరియాలో నిర్వహించాలన్న ప్రతిపాదన ఏకగ్రీవ ఆమోదం పొందింది. కాప్ - 11 సమర్థ నిర్వహణపై అభినందనలు తెలుపుతూ యూరోపియన్ యూనియన్ ఒక ప్రతిపాదన చేయగా.. సభ్యదేశాలు ఆమోదించాయి. ఆ తరువాత ప్రతినిధులందరూ కొరియా ఆతిథ్యమిచ్చిన విందుకు హాజరయ్యారు.

జీవవైవిధ్యసదస్సులో పాల్గొన్న సభ్యదేశాలు ఏకాభిప్రాయానికి వచ్చిన అంశాలు.. వాటి వివరాలు..

- జీవవైవిధ్య పరిరక్షణకు, వాతావరణ మార్పుల నిరోధానికి రూపొందించే ప్రణాళికలను వేర్వేరుగా కాకుండా, ఒక దానితో మరొకదానికి సంబంధం ఉండేలా రూపొందించాలని సదస్సు సలహా ఇచ్చింది.

- ఐచీ లక్ష్యాల్లో ఒకటైన నీటివనరుల పరిరక్షణకు మరిన్ని చర్యలు తీసుకోవాలని సభ్యదేశాలు కోరాయి.

- ప్రపంచంలో.. అంతరించి పోతున్న జీవుల సంఖ్య (40 శాతం) ద్వీపాల్లోనే ఎక్కువగా ఉందని సదస్సు ఆవేదన వెలిబుచ్చింది. ద్వీపాల్లో జీవవైవిధ్య పరిరక్షణ చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చింది.

- రక్షిత ప్రాంతాల పరిరక్షణకు జాతీయ ప్రణాళికలను రూపొందించుకోవాలని, అవసరమైతే ప్రైవేట్ సంస్థల నుంచీ నిధులను సేకరించాలని పేర్కొంది.

- జలజీవులకు సంబంధించిన అంశాలలో స్థానిక ప్రభుత్వాలే నిర్ణయాలు తీసుకోగలవని, అందువల్ల సభ్యదేశాలే సముద్ర ప్రాంతాల జీవవైవిధ్య పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యాన్నివ్వాలని కోరింది.

- జీవవైవిధ్య పరిరక్షణ వ్యూహాత్మక ప్రణాళికలో పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ కీలక పాత్ర పోషిస్తుందని సదస్సు అభిప్రాయపడింది.

- జీవవైవిధ్య పరిరక్షణకు తీసుకొనే చర్యలన్నింటిలోను స్త్రీలకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని సభ్యదేశాలను కోరింది.

- జీవవైవిధ్యం దెబ్బతినటానికి, పేదరికానికి మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషించాలని కోరింది.

- వైవిధ్య పరిరక్షణలో స్థానిక ప్రజల పాత్రను గుర్తించాలని.. వీరు పరిరక్షణ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయాలని సూచించింది.

- అంతర్జాతీయ జీవవైవిధ్య లక్ష్యాలను చేరుకోవాలంటే జాతీయ జీవవైవిధ్య లక్ష్యాలను సమర్థవంతంగా రూపొందించి అమలు చేయాలని పేర్కొంది.

- ఒక ప్రాంతంలో లేని కొత్త జీవజాతులను ప్రవేశపెట్టే అంశంపై అంతర్జాతీయ ప్రమాణాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను సదస్సు గుర్తించింది.

- జీవవైవిధ్య సదస్సులోని మూడు ప్రధానమైన లక్ష్యాలకూ వాణిజ్యానికి మధ్య ఉన్న సంబంధాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సభ్యదేశాలను కోరింది. వైవిధ్య పరిరక్షణ కోసం జాతీయ ప్రభుత్వాలతోను, స్వచ్ఛంద సంస్థలతో, స్థానిక ప్రజలతో సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలని వాణిజ్య సంస్థలకు సదస్సు పిలుపునిచ్చింది. జీవవనరులను ఉపయోగించుకోవటం వల్ల వచ్చే లాభాలలో కొంత శాతాన్ని పంచుకోవాలని కోరింది.

- నగోయా ప్రోటోకాల్‌ను వెంటనే ఆమోదించాలని సభ్యదేశాలను సదస్సు కోరింది. యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ ఒప్పందానికి సంబంధించి, సభ్యదేశాలన్నింటితోను సంప్రదింపులు జరపాలని ఎగ్జిక్యూటివ్ సెక్రటరీని కోరింది. ఈ సంప్రదింపుల నివేదికను అన్ని దేశాలకూ పంపాలని సూచించింది.

- జీవవైవిధ్యంపైనా వాతావరణంపైనా జియో ఇంజినీరింగ్ చూపించే ప్రతికూల ప్రభావాలపై సమర్పించిన నోట్‌ను గుర్తించింది.

- కృత్రిమ జీవుల వల్ల జీవవైవిధ్యానికి తీవ్రహాని జరిగే ప్రమాదముందని పేర్కొంది. ఈ జీవులకు సంబంధించిన అంశాలు, ఒప్పందాల్లో ఉన్న లోటుపాట్లను గుర్తించాలని ఎగ్జిక్యూటివ్ సెక్రటరీని కోరింది.

- జీవవైవిధ్యంపై ఇప్పటి దాకా ఎటువంటి సమీక్ష జరపని సభ్యదేశాలు వెంటనే ఈ అంశంపై దృష్టి పెట్టాలని సదస్సు పిలుపునిచ్చింది. జీవవైవిధ్య వ్యూహాత్మక ప్రణాళిక 2011-20కు అనుగుణంగా జాతీయ లక్ష్యాలను, ప్రణాళికలను రూపొందించుకోవాలని పిలుపునిచ్చింది. ఈ దిశగా సాధించిన పురోగతిని కాప్-12లో తెలియజేయాలని కోరింది.